


"ఓరేయ్ గాడిదా! రాజూ! ఏం చేస్తున్నావ్?"

"...................."

"విన్నేరా దున్నపోతు....ఎక్కడ తగలడ్డావ్! ఒరేయ్ దొంగ వెధవ!"

"అబ్బబ్బ! ఏమిటా తిట్లూ? కాస్త సౌమ్యంగా పిలవరాదూ!"

"మీరూరుకోండి. వాడికి కొవ్వెక్కింది. వాడిని నరికి పోగులేసినా పాపంలేదు. నిన్న వనగా ఇంటి బూజు దులపమని చెప్పాను. అబ్బాయి రూము ఎట్లా వుందో చూడండి! పందికొక్కులా తిని నిద్రపోతాడా వెధవ!"

"మరి మనిషి అన్న తర్వాత రెస్టు తీసుకోకపోతే ఎట్లా? ఇందుకే నీ దగ్గిర ఏ పని వాళ్లూ ఉండరు."

"అదుగో! ఆ మాటంటేనే నాకు ఒళ్ళు మండు....అదేం మాట? నా కోసమా ఈ పనులన్నీ! ఇల్లు క్లీన్‌గా వుండాలని మీరేగా లెక్చరిస్తారు!"

"అది సరే. కాస్త నెమ్మదిగా, మంచిగా వాళ్ళ దగ్గిర్నుంచి పని తీసుకోవాలి అంటున్నా."

"ఇంకా నెమ్మదిగానా! ఇట్లా గొంతు చించుకుని అరిస్తేనే పలకని వెధవలు, నెమ్మదిగా పిలిస్తే పలుకుతారా? వాడి తల పొగరు చూశారా! ఇంకా రాలేదువాడు...."

"భోంచేస్తున్నాడేమో పాపం! ఇప్పుడేగా నేను భోంచేసిన కంచం తీసుకెళ్ళాడు!"

"దొంగ వెధవండీ! వాడి భోజనం ఎప్పుడో అయిపోయి ఉంటుంది. మీరు తినేదాకా వాడు ఆగుతాడనుకున్నారా? మీ చాదస్తంగానీ...."

"సరే నీ ఇష్టం. మీటింగ్ ఉంది, వెళ్ళొస్తా!"

"అమ్మగారు! పిల్చారా?"

"దొంగ వెధవ....నేను నిన్ను పిల్చింది నిన్నరా! ఈరోజు కాదు. ఇంతసేపు అయ్యాక, నువ్వొచ్చి 'పిల్చారా' అంటే ఏం చెప్పేది? నిన్నెందుకు పిల్చానో నేను మర్చిపోయాను....పిల్చిన వెంటనే వస్తే గదా!"

"అన్నం తింటున్నానండమ్మగారూ."

"అదుగో అదీ! ఎప్పుడు పిల్చినా అన్నం తింటున్నానంటం....అన్నం తినేటప్పుడు పిలుస్తుంది అనే అఘాయిత్యం వేరే నా నెత్తి కట్టడం. నిన్నెందుకు పిల్చానో నువ్వొచ్చి చచ్చేలోగా మర్చిపోయాను. ఇకనైనా పిలవగానే ఒచ్చి తగలడు...."

"ఆఁ అన్నట్టు వెళ్ళి ఆరేసిన అబ్బాయి బట్టలన్నీ తీసుకెళ్ళి లాండ్రీలో ఇస్త్రీ చేయించుకురా. వాడు ప్రొద్దున్నే చెప్పి వెళ్ళాడు కాలేజీ కెళ్తూ...."

"సరే అమ్మగారూ....వెళ్తున్నా...."

* * *

"ఒరేయ్ రాజూ! దొంగవెధవ. ఏమూలో దాక్కుంటాడు....ఒసే నరసూ ఆ రాజు వెధవ ఎక్కడ తగలడ్డాడే! ఇల్లంతా బూజు దులపమంటే ఇంకా దులపనేలేదు."



"అమ్మగారూ సాయంకాలం సినిమా కెళ్ళొస్తానండీ...."

"అలాగే, వెళ్ళిరా."

★ ★ ★

"ఒరే రాజూ ! రాజేడీ నరుసూ !"

"ఏమోనమ్మా !

"దొంగ వెధవ. వీణ్ణి పిలవలేక చస్తున్నాను వినిపించీ ప ల క డు కొవ్వెక్కిన గాడిద."

"అబ్బబ్బ ! ఎప్పుడూ ఎందుకట్లా తిడతావు పాపం. అన్ని పన్లూ చేస్తూనే వున్నాడు."

"మీరు ఆ దొంగ వెధవని వెనకేసుకొస్తారేం .... వాడు మీ ప న్ల న్నీ సక్రమంగా చేస్తాడని మీకు వాడంటే అంత అభిమానం. మరి ఇంటి పనులూ చూడాలిగా. వా డెంత సోమరి గాడిదనుకున్నారు ! ఒట్టి మందమతి వెధవండీ !"

"దులిపాడమ్మా ! ఒక్క చిన్న య్యగారి గది దులపలా. చిన్నయ్యగారు చదు ్కుంటూ కూచున్నారు. ఈ రోజొద్దు రేపు దులపరా అన్నారంట. అందుకని ఆ గది మాత్రం ఒదిలి పెట్టాడు."

"అట్లాగా. అసలు వాడేడీ ?"

"చిన్నయ్యగారి బట్టలు యిస్త్రీ చేసుకు రమ్మని చెప్పారంటగా. అందుకె ్డు."

"ఓహో....అవునవును .... ాం డ్రీ కెళ్ళాడు."

★ ★ ★



"ఒరేయ్ రాజూ....ఇంవారా న్నయ్య గారి చొక్కాలూ, బనియన్లూ వే ్కో.... మొన్నెప్పుడో నీ కిమ్మని ఇ‌చా డు.... ఏంరా అట్లా వున్నావూ ! ఒంట్లో బాగా లేదా !"

"బాగానే వుందండమ్మగారూ."

"పరే వెళ్ళి టిఫిన్ తిని కాఫీత ్ప."




ఫోన్ : 3274

# ది బోంబే స్టుడియో

అలంకార్ సినిమా వద్ద,

**విజయవాడ - 3**

గ్రూపు ఫొటోలకు, శుభ సందర్భాలలోను

విస్మరించకండి

ప్రొ॥ అహోబలరావు


"నువ్విలా తిడుతూంటే ఎవడికైనా వున్న మతి పోతుంది...."

"అదుగో మీరు వాడిని వెనకేసుకొస్తేనే నా కరికాలి మంట. వాడికి ఎంతిస్తున్నానో, మీకేం తెలుసు ? మొన్న వాళ్ళ అమ్మ ఒంట్లో బాగాలేదంటే ఇరవై రూపాయ లిచ్చాను. అడ్వాన్సు అరవై రూపాయ లిచ్చాను. అదీగాక అబ్బాయి బట్ట లిస్తుం టాను "

"నువ్వేమిచ్చినా లాభంలేదు. నువ్వు తిట్టే తిట్లతో అంతా మర్చిపోతారు."

"పోనివ్వండి_ దరిద్రపు వెధవలు. ఈ పని వెధవల మంచి నాకేల కావాలి ? అందుకే యీ దొంగ వెధవల కేదీ ఇవ్వబుద్ధే యిదు. వీళ్ళను అయ్యో పాపం అంటం నాదే తప్పు. మీరు నయాపైసా ఇచ్చినా సంతోషపడిపోతారు. 'అయ్యగా రిచ్చారు' 'అయ్యగా రిచ్చారు' అంటూ. నే నేమిచ్చినా పాపిష్టి వెధవలకి తృప్తిలేదు, మంచి పేరూ లేదు."

"ఊరికే యివ్వక్కర్లా. ప్రేమగా పలక రిస్తాను. వాళ్ళని తిట్టను. వాళ్ళకేం కావాలో విచారిస్తుంటాను. అది చాలు వాళ్ళకు. అద రణ కంటే మించింది మనిషికేం కావాలి!"

"ఉహూఁ. అయితే మీ ఆదరణ తిని బ్రతకమనండి. దొంగ వెధవలు మళ్ళా ఏది కావాలన్నా నన్నే అడుగుతారు. మీ దాకా ఏదీ రానివ్వరు. వాళ్ళ దొంగ బుద్ధులు మీకేం తెలుసు! సాయంకాలం సినిమా కెళ్తా నన్నాడు. వెళ్ళిరమ్మన్నాను. నేను వాళ్ళకు లీవు ఇవ్వను, సినిమాలకు కూడా పంపిం చను, రాక్షసిని అని మీ రనుకుంటారు. నవ్వుతారేం !"

"అది కాదు. వాడిని సినిమాకు పంపించి వా డెక్కడో దాక్కున్నాడు సోమరి, దొంగ వెధవ అని అన్యాయంగా తిట్టావే వాడినీ. అందుకు నవ్వుతున్నాను. నీ మనస్తత్వం అయోమయకేం... పనివాళ్ళ నాకేం అర్థ మవుతుంది. ప్చ్ !"

***